


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 7 మే 2025 పేజీలు 8

అర్జీ అంటే కాగితం కాదు..

## ప్రజల ఆవేదన

- పరిష్కరించాలన్న తపన, సహనం అవసరం
- సమస్యను సంతృప్తి చెందేలా పరిష్కరించినప్పుడే సార్ధకత
- అర్జీదారులను కుటుంబ సభ్యులుగా భావించి సమస్యకు పరిష్కారం చూపండి
- సీఎంవో పీజీఆర్ఎస్ సెల్ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ డా. సీహెచ్ చిన్నారావు
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ సామర్థ్య నిర్మాణ శిక్షణ వర్క్‌షాప్

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 6, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజలు సమర్పించే అర్జీని కాగితంలా భావించొద్దని.. వారి వేదనగా భావించి పరిష్కరించాలన్న తపన, సహనం ఉన్నప్పుడే అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు పరిష్కారం లభించి, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని.. జిల్లా అధికారులు అర్జీదారులను వారి కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి అర్జీకి సరైన పరిష్కారం చూపాలని సీఎంవో పీజీఆర్ఎస్

2 లో



# 80 లక్షల

## పనిదినాల కల్పనే లక్ష్యం

- ఉపాధి హామీతో శ్రామికులకు ఆర్థిక ఊతమిద్దాం..
- పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి..
- శ్రామికులకు కనీస వేతనం రూ.307 కల్పించాలి..
- మూడువేల పంట కుంటల నిర్మాణం చేపట్టాలి..
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



మిగతా 2లో

నిషేధిత భూములకు విముక్తి కలిగించి

# సర్వ హక్కులు కల్పించాం..



- జిల్లా కలెక్టర్ బాలాజీ ఎనలేని కృషి చేసి సహకారాన్ని అందించారు
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములుగా ఉండిపోయిన 22(ఏ) నిషేధిత జాబితాలోని భూములకు విముక్తి కలిగించి వాటిపై సర్వహక్కులు కల్పించామని రాష్ట్ర గనులు భూ గర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం ఉదయం మంత్రి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా సహకార మార్కెటింగ్ మిగతా 2లో...

### విజేతలతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమాన ప్రయాణం




వివరాలు 5 లో..

### ఉత్తమ క్రీడా పాలసీని రూపొందించనున్న కూటమి ప్రభుత్వం

8



(మొదటిపేజీ తరువాయి)

## అర్జీ అంటే కాగితం కాదు.. ప్రజల ఆవేదన

సెల్ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ డా. సీహెచ్ చిన్నారావు అన్నారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లాస్థాయి అధికారులకు సామర్థ్య నిర్మాణ శిక్షణ వర్క్‌షాప్ జరిగింది. పీజీఆర్ఎస్ ద్వారా గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారి అర్జీని స్వీకరించింది మొదలు నిర్దేశ గడువులో దరఖాస్తు దారుడు పూర్తి స్థాయి సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించే వరకు వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవహరించాల్సిన తీరుపై చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నారావు సూచనలు చేసి, అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని సహానుభూతితో, నిజాయితీగా పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. అర్జీ అంటే ఒక కాగితం కాదు.. దాని వెనుక కొందరి జీవితాలు, ఉద్వేగాలు, ఆవేదనలు ఉంటాయన్న విష యాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి శాఖకు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీగా ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని.. అర్జీని కిందిస్థాయి అధికారికి అప్పగించకుండా గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారే అర్జీదారునితో ఫోన్లో లేదా నేరుగా కలిసి మాట్లాడి, సమస్యను సావధానంగా వినాలన్నారు. సున్నిత అంశాల్లో అయితే నేరుగా కలిసి మా ట్లాడటం మంచిదని పేర్కొన్నారు. మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్‌హెచ్‌వో తదితర అధికారులు అర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అప్పుడే అర్జీల పరిష్కారంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగుతుందని వివరించారు. కిందిస్థాయిలో పరిష్కారానికి వీల్లేని వాటిని సరైనవిధంగా పైస్థాయికి పంపాల్సి ఉంటుందని, అదేవిధంగా అర్జీదారునికి తెలుగులో స్పష్టమైన వివరణతో ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. సమర్థవంతమైన సమస్య పరిష్కారం అనేది కేవలం ప్రజలకు, ప్రభుత్వానికే కాకుండా అధికారి వ్యక్తిగత, వృత్తిగత వృద్ధికి ఉపయోగపడు తుందని, సమష్టి భాగస్వామ్యంతో ప్రభుత్వ లక్ష్యాలు, దార్శనికతకు అనుగు ణంగా జిల్లా కలెక్టర్‌గారి సారథ్యంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా ముందుకుతీసుకెళ్లాలని చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నారావు సూచించారు. గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆడిటింగ్, ఫీడ్‌బ్యాక్ మెకానిజం తదితరాల పైనా వర్క్‌షాప్‌లో వివరించారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాల యాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల, డివిజన్ స్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు..

## నిషేధిత భూములకు విముక్తి కలిగించి సర్వ హక్కులు కల్పించాం

సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి మచిలీపట్నం నగరంలోని 4, 5 డివిజన్ల సర్కారు వారి తోట పరిధిలో ఉన్న సెక్షన్ 22 (ఏ)లో నమోదు కాబడిన భూములకు మినహాయింపు ఉత్తర్వులు విడుదల చేయు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బ్రిటిష్ వారి కాలంలో ఏర్పాటై సర్కార్ వారి తోటగా పిలవబడిన ఈ ప్రాంతంలోని భూములు 22(ఏ) నిషేధిత జాబితాలో ఉండటం వల్ల కాలనీవాసులకు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఇప్పటివరకు అవకాశం లేకపోయిందన్నారు. అత్యవసర సమయంలో రుణాలు కోసం లేదా అమ్ముకోవడానికి సాధ్యపడక ప్రజలు ఎన్నో ఇబ్బందులను పడ్డారని మంత్రి గుర్తు చేశారు. అటువంటి ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించడానికి, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీ ప్రకారం నేడు వారి భూములను 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగించి దాదాపు 340 మందికి పూర్తి హక్కులు కల్పించి అందుకు సంబంధించిన ఉత్తర్వులను వారికి అందించడం జరిగిందన్నారు. రహదారులు, పార్కులు, చర్చ్‌లు, గుళ్ళు తదితర కమ్యూనిటీ ఆధారిత భూములను సబ్ డివిజన్ చేసి, వ్యక్తిగత భూములకు ప్రత్యేక సర్వే నంబర్ కేటాయించడం జరిగిందన్నారు. నిషేధిత జాబితా నుంచి తొలగింపు ప్రక్రియకు జిల్లా కలెక్టర్ ఎనలేని కృషి చేసి సహకారాన్ని అందించారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మిగతా ప్రాంతాలలో కూడా రెవెన్యూ సమస్యలున్న భూములను గుర్తించి వారికి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి రవీంద్ర సూచనల మేరకు నగరంలో పారిశుధ్య నిర్వహణ, రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఈ క్రమంలో ఎన్నో ఏళ్లుగా సర్కార్ వారి తోట పరిధిలోని భూములు బ్రిటిష్ వారి కాలం నుంచి నిషేధిత భూముల జాబితాలో సర్వే నంబర్లు ఉండటం వల్ల ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలకు నివాసానికి తప్ప వారి అవసరం మేరకు ఈ భూములు ఉపయోగపడకుండా ఉండిపోయాయన్నారు. అయితే రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం వారి భూములను 22(ఏ) నిషేధిత జాబితా నుంచి చట్టబద్ధంగా తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు పూర్తి హక్కులు కల్పించిందన్నారు. 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తమ భూములను తొలగించి వాటిపై సర్వహక్కులు కల్పించినందుకు కాలనీవాసులు మంత్రి రవీంద్రను, కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్‌డిఓ కే స్వాతి, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, కార్పొరేటర్ ఛాయాదేవి, మచిలీపట్నం నార్త్ మండలం తహసిల్దార్ నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 80 లక్షల పనిదినాల కల్పనే లక్ష్యం

**ఉపాధి హామితో శ్రామికులకు ఆర్థిక ఊతమిద్దాం..**

**పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి..**

**శ్రామికులకు కనీస వేతనం రూ.307 కల్పించాలి..**

**మూడువేల పంట కుంటల నిర్మాణం చేపట్టాలి..**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో/కంచికచర్ల, మే 6, మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా పని కోరిన శ్రామికులకు ఈ ఏడాది జిల్లాలో 80 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, శ్రామికులకు 307 రూపాయల కనీస వేతనం కల్పించి ఆర్థిక ఊతం ఇవ్వాలని మూడు వేల పంట కుంటలతో పాటు నాలుగు వేల ఎకరాలలో ఉద్యాన పంటల పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సమీపంలో అమృత సరోవర్ చెరువు పనులను, కంచికచర్లలో పంట కుంట, ఫీడర్ చానల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం మోటర్ బైక్‌పై సుడిగాలి పర్యటనతో ఉపాధి హామి పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన పనులు అత్యంత పారదర్శకత నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది శ్రామికులకు 80 లక్షల పని దినాలను కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 25 లక్షల పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. ఉపాధి హామి ద్వారా మూడు వేల పంట కుంటలను నిర్మించాలని లక్ష్యంగా నిర్ధేశించామని, పంట కుంటల నిర్మాణం పూర్తి చేయాలని పంట కుంటల నిర్మాణం వలన కురిసిన వర్షపు నీటిని రైతులు నిల్వ చేసుకుని మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చేపట్టిన పనుల ద్వారా శ్రామికులకు ప్రభుత్వం నిర్ధేశించిన 307 రూపాయల దినశరి వేతనం తప్పనిసరిగా లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండు వేసవిని దృష్టిలో పెట్టుకుని వేకువజామునే పనులు మొదలు పెట్టి 10 గంటల సమయానికి పనులను నిలిపి వేయాలన్నారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో శ్రామికులకు వేసవి షేడ్‌లను, తాగునీరు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో కూడిన మెడికల్ కిట్లను ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామి పనులలో భాగంగా అమృత సరోవర్ చెరువుల తవ్వకం, కందకాల తవ్వకం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం, కమ్యూనిటీ సోప్ పిట్ల నిర్మాణం, చెరువు, కాలువ గట్లపై మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. మల్లె, గులాబి పూల తోటలు, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల తోటలు పండిరచే ఉద్యాన రైతులు పంట కుంటలను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామి ద్వారా రైతులకు ఆర్థిక ఊతం కల్పించడంలో జిల్లాను అగ్రగామిగా నిల్పి ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధించడంలో అధికారులు సిబ్బది సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఉపాధి హామి పనుల పరిశీలనలో కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. రాము, నందిగామ ఆర్‌డివో కె. బాలకృష్ణ, కంచికచర్ల యంపిడివో బి. లక్ష్మీకుమారి, ఏపిడి వెంకటేశ్వరరావు, ఎపివోలు ప్రమీళ, రమాదేవి, ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్స్ సతీష్ చంద్ర, జనార్ధన్, ఉపాధి హామి సిబ్బంది ఉన్నారు.







# త్వరలో అందుబాటులోకి టూరిజం ప్యాకేజీ

**పర్యాటకులకు మధురానుభూతి మిగిల్చేలా రూపకల్పన**

**యువతకు గైడ్లుగా వారం రోజుల పాటు శిక్షణ**

**వినూత్న ఆలోచనలను భాగస్వామ్య పక్షాలు పంచుకోవచ్చు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 6, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో పర్యాటకులకు మధురానుభూతి మిగిల్చేలా రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలు త్వరలో అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. టూరిజం ప్యాకేజీలపై పర్యాటక శాఖ అధికారులతో పాటు టూర్ ఆపరేటర్లు, టూర్ అండ్ ట్రావెల్ ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీల గురించి వివరించారు. ప్యాకేజీల కింద సందర్శనకు అందుబాటులో ఉన్న ప్రాంతాలు, ప్యాకేజీల ధరలు, పర్యాటకులకు కల్పించే వివిధ సౌకర్యాలను వివరించి, సలహాలు, సూచనలు కోరారు. భాగస్వామ్య పక్షాల సూచనలను పరిగణనలోకి తీసుకొని మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం, కొండపల్లి ఖిల్లా, పవిత్ర సంగమం, భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, ఉండవల్లి గుహలు, మంగళగిరి ఎకో పార్క్ ఇలా ప్రస్తుతానికి 27 ప్రదేశాలను ప్యాకేజీల్లో చేర్చామని, హొటళ్లు, ట్రావెల్ తదితర విభాగాల అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి రూపొందించిన పర్యాటక ప్యాకేజీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. పర్యాటకులకు చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల విశిష్టతను వివరించేందుకు వీలుగా దాదాపు 50 మంది యువతకు వారం రోజులపాటు గైడ్లుగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు మెరుగైన ఆతిథ్య సేవలందించేందుకు వీలుగా టూర్ ఆపరేటర్లు, డ్రైవర్లు వంటివారికి కూడా శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. సాఫ్ట్ స్కిల్స్‌ను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రావెల్, హొటళ్లు, టూర్ ఆపరేటర్లు, మీడియా తదితర భాగస్వామ్య పక్షాలు అమరావతికి గేట్‌వే అయిన విజయవాడకు గౌరవం పెరిగేలా, జిల్లాకు మంచి పేరు తీసుకురావడంలో కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డా. తరుణ్ కాకాని, టూర్స్ అండ్ ట్రావెల్ ఏజెన్సీల అసోసియేషన్ల మెంబర్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, ఉపాధ్యాయులకు శిక్షా అవార్డ్స్ 2024-25 ప్రదానం చేసిన లీడ్ గ్రూప్







**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ సంస్థ అయిన లీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉత్తమ పాఠశాలలు, ఉపాధ్యాయులకు శిక్షా అవార్డ్స్ ప్రధానం చేసింది. హైదరాబాద్‌లో శిక్షా అవార్డ్స్ 2024-25 యొక్క మూడవ ఎడిషన్‌లో లీడ్ గ్రూప్ హెడ్ సుమీత్ మెహతా మాట్లాడుతూ దేశంలోని అతిపెద్ద పాఠశాల అవార్డు కార్యక్రమాలలో ఇందులో మొదటిదన్నారు. లీడ్ గ్రూప్ ద్వారా నిర్వహించబడే శిక్షా అవార్డ్స్, విద్యా శ్రేష్ఠత కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తూ, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్న విద్య నిపుణులు ఉపాధ్యాయులను గుర్తించి, సన్మానించేందుకు ఉద్దేశించినాదన్నారు. ఈ పాఠశాలలు, స్థానం లేదా పరిమాణంతో సంబంధం లేకుండా, జాతీయ విద్యా విధానం (ఎన్ సి ఎఫ్)కు అనుగుణంగా, బహుముఖ బోధన-అభ్యాస పద్ధతులను తమ తరగతి గదులలో ఖచ్చితమైన ప్రణాళిక, శిక్షణ, పర్యవేక్షణ ద్వారా విజయవంతంగా అమలు చేశాయన్నారు.

2024-25 శిక్షా అవార్డ్స్‌లో 2900కు పైగా పాఠశాలలు 29,000కు పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. పాఠశాల అవార్డు విభాగాలలో జాతీయ విజేతలు, జోనల్ విజేతలు రాష్ట్ర విజేతలు ఉన్నారన్నారు. ఈ అవార్డుల కార్యక్రమం ద్వారా భారతదేశ వ్యాప్తంగా 3000కు పైగా పాఠశాల నిపుణులు విద్యావేత్తలను అవార్డులు గుర్తింపుతో సన్మానిస్తున్నామన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 27 పాఠశాలలు, తెలంగాణలో 28 పాఠశాలలు, తమిళనాడు, కర్ణాటకలలో ఒక్కో రాష్ట్రంలో 7 పాఠశాలలు ఉన్నాయని చెప్పారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా ఇన్ చార్జ్ కమిషనర్ సర్వశ్రేష్ఠ త్రిపాటి వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 26 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లలో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 26 మందిలో 08 మందికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున మిగిలిన 18 మందికిఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు.

# మరియమ్మ భౌతికఖాయానికి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ నివాళి



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 18వ డివిజన్ రాణిగారి తోటకు చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త వేముల మరియమ్మ గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ అక్కడకు వెళ్ళి మరియమ్మ భౌతికఖాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పగడాల వెంకటేశ్వర్ రెడ్డి, పత్తి రామారావు దేవల శ్రీను మర్రి వెంకటరమణ వేముల తిరుమల వాసు వేముల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నమూనాతోనే కులగణన జరపాలి

## సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు గిడుగు రుద్రరాజు



**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ నమూనాతో దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన జరపాలని కేంద్రానికి సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు గిడుగు రుద్రరాజు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన నిర్వహించిన విధానం అద్భుతంగా ఉందని.. కేవలం కులాల వారీ లెక్కలే కాకుండా బీసీల సామాజిక, ఆర్థిక, విద్య పరమైన వెనుకబాటుతనాన్ని నిర్ధారించారన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే కులగణనకు కట్టుబడి ఉందన్నారు. గతంలో కులగణన చేయాలని కోరిన వారిని మోదీ అర్బన్ నక్సల్స్‌గా అభివర్ణించారని విమర్శించారు. బీజేపీ నేతలు ఒప్పుకున్నా లేకున్నా.. నూరు శాతం రాహుల్ గాంధీ ఒత్తిడితోనే కేంద్రం కులగణన నిర్ణయం తీసుకుందని రుద్రరాజు స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగాల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని పేర్కొన్నారు. మే చివరి వరకు దేశవ్యాప్తంగా "సంవిధాన్" బచావో" ర్యాలీలో భాగంగా కుల గణనపై అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కుల గణనకు నిర్దిష్ట కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలి. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కుల గణనకి కట్టుబడి ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్రమైన కుల గణన జరిపిందన్నారు. 1951లో కులగణనను "జన సంఘ్" వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారని తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా సమగ్ర కుల గణనను కేంద్రం నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (5) ద్వారా, బలహీన వర్గాలకు ప్రయివేట్ విద్యాసంస్థల్లో కూడా రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వం అవకాశం కల్పించిందని.. అయితే, కేంద్ర ప్రభుత్వం మాత్రం అమలు పరచడం లేదు అన్నారు. ప్రజల నుంచి సమగ్ర సమాచారాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ద్వారా సేకరించిందని రుద్రరాజు పేర్కొన్నారు.

# దోమల నివారణకు యాంటీ మలేరియా ఆపరేషన్లు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో ప్రజలకు దోమ కాటు వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నగరంలో బయాలజీ సూర్యకుమార్ ఆధ్వర్యంలో యాంటీ లార్వే ఆపరేషన్స్‌ను మలేరియా సిబ్బంది విస్తృతంగా చేపడుతున్నారు. మంగళవారం ఉదయం 30 వ వార్డు దేవి నగర్ బుడమేరు కెనాల్, 57 వ వార్డు కొత్త ఆర్ఆర్ పెట్ బుడమేరు కాలువ, యం ఎల్ ఆయిల్ స్ప్రే, 60 వ వార్డు వాంబే కాలనీ కల్వర్ట్ పవర్ స్ప్రే & ఏయల్‌ఓ కార్యకలాపాలు, 61 వ వార్డు పాయ కాపురం చెరువు తూతుకాడ శుభ్రపరిచే పని, గుర్రపు డెక్కులను బొట్ల సహాయంతో మలేరియా సిబ్బంది పరిశుభ్రపరిచారు. నీటి నిలువలు ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. నీరు నిల్వ ఉన్నచో దోమ పుట్టుకకు కారణమవుతుందని ఎప్పటికప్పుడు యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహిస్తూ ప్రజలకు దోమ కాటు వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని ఇంచార్జి కమిషనర్ అన్నారు.





# మహీంద్రా డీలర్షిప్‌న్ను అవిష్కరించిన ఏఎంపీఎల్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతి పెద్ద అటోమొబైల్ రిటైల్ సంస్థలలో ఒకటైన ఆటోమోటివ్ మానుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడలో మంగళవారం దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మహీంద్రా డీలర్షిప్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మహీంద్రా నుండి వీపీ-సేల్స్, కస్టమర్ కేర్ సీఎక్స్ పవన్ కుమార్, ప్రెసిడెంట్ అండ్ నేషనల్ సేల్స్ హెడ్ బనేశ్వర్ బెనర్జీ, "ఇరు సంస్థల నుంచి ఇతర సీనియర్ ఆఫీసర్ హాజరైయ్యారు. విజయవాడలోని ఏలూరు రోడ్డు, ఎనికెపాడులో వ్యూహాత్మకంగా ఉన్న ఈ ఆధునిక 3ఎస్ (సేల్స్, సర్వీస్, స్పేర్స్) సౌకర్యం 1.03 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఇందులో 14 వాహనాలను ఒకేసారి ప్రదర్శించగల విశాలమైన షోరూమ్ ఉంది. మహీంద్రా విస్తృత శ్రేణి వాహనాలు - ప్యాసింజర్ వెహికల్ (ఐసీఈ, ఈవీ), స్మాల్ కమర్షియల్ వెహికల్ (ఎస్సీవీ), లాస్ట్ మైల్ మొబిలిటీ (ఎల్పిందిం) అన్నీ ఒకే చోట లభిస్తాయి. ఈ కొత్త సౌకర్యం వాహన విక్రయాలు, అమ్మకాల తర్వాత సేవలతో పాటు వాహన ఫాస్ట్ ఛార్జింగ్ సౌకర్యాన్ని అందించేలా రూపొందింది. అద్భుక రంగుల సమ్మేళనం, ఆకర్షణీయమైన లైటింగ్, సహజమైన సాంకేతికతతో షోరూమ్లోని ప్రతి అంశం అభివృద్ధిపరమైన డిజైన్. అవిష్కరణ, ఆకర్షించేవిధంగా రూపొందించారు. కస్టమర్లు ఈ కేంద్రంలో అడుగుపెట్టగానే కొత్త టెక్నాలజీలను ప్రత్యక్షంగా చూడగలుగుతారు. అనే వింక్ట్రిక్ వాహనాల ఫ్లాట్ ఫారమ్, ప్రపంచంలో వేగంగా పనిచేసే అనే స్మార్ట్ సిస్టమ్, అలాగే హీరో ఫీచర్లు కూడా ఇందులో కనువిందు చేస్తాయి. అందులో 61 అరువారన సర్వీస్ కేట ఉన్నాయి. ఇవి సం.నికి సుమారు 25వేల మంది కస్టమర్లకు సులభంగా సేవలందించగలను.





## పేరు మార్పు

కొక్కిలిగడ్డ రమేష్ తండ్రి : నారాయణ కొక్కిలిగడ్డ, డోర్ నెం. 31/149, రాజరత్నపూర్, బందరుకోట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా. ఇందు మూలముగా దృవీకరించునది ఏమనగా వాస్తవానికి నా పేరు కొక్కిలిగడ్డ రమేష్ అనియు బందు, మిత్రులు కొక్కిలిగడ్డ రమేష్ బాబు అని పిలుచుటచేత, నా యొక్క ఆధార్ కార్డు, సేవింగ్స్ ఎకౌంటు మొ॥లగు ధృవీకరణ పత్రాల మీద కొక్కిలిగడ్డ రమేష్‌గా పేర్కొనబడి, నా యొక్క పాస్‌పోర్టు మీద మాత్రం తప్పుగా కొక్కిలిగడ్డ రమేష్ బాబు అని పేర్కొనబడినది. వాస్తవానికి నా యొక్క పేరు మాత్రం కొక్కిలిగడ్డ రమేష్ అని తెలయచేయుచున్నాను.

కొక్కిలిగడ్డ రమేష్ తండ్రి : నారాయణ కొక్కిలిగడ్డ, డోర్ నెం. 31/149, రాజరత్నపూర్, బందరుకోట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

## డయల్ యువర్ ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, సదవకాశం కల్పించారు. సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి ఫిర్యాదు సమర్పించడానికి రాలేని ప్రజల కోసం ఈ శనివారం అనగా 10.5.2025 వ తేదీ ఉదయం 11 నుండి 12 గంటల వరకు మీ సమస్యలను నేరుగా ఎస్పీ ఆర్ గంగాధరరావుకి ఫోన్ ద్వారా తెలుపుకునే అవకాశం. మీరు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తి 9440796400 నెంబర్‌కు తెలియజేసి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు.

## మొగులూరు టీడీపీ అధ్యక్షుడిగా వెలగా నరసయ్య



**కంచికచర్ల మే 6 మేజర్ న్యూస్ :** మండలంలోని మొగులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా వెలగా నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ కమిటీలలో భాగంగా మొగులూరు గ్రామానికి చెందిన వెలగా నరసయ్యని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు గ్రామ నాయకుల సమక్షంలో నియమించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం బాధితుడికి అండగా తాతయ్య



**జగ్గయ్యపేట మే 06 మేజర్ న్యూస్ :** మండలంలోని, గౌరవరం గ్రామానికి చెందిన షేక్ చాంద్ భి అనారోగ్యంతో బాధపడుతూ తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిగా లేక చాంద్ భి కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి విన్నవించడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వెంటనే ప్రభుత్వం తరపున వారికి 60,000 విలువ గల ఎల్ ఓ సి ను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సిను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలిగా శాఖమూరి వెంకట కుమారి



**జగ్గయ్యపేట మే 06 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల కాలంలో నందిగామకు చెందిన శాఖమూరి వెంకట కుమారి వైఎస్ఆర్సిపి ఎన్టీఆర్ జిల్లా అంగన్వాడీ విభాగ అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, నియోజకవర్గ మహిళా నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు.

## చంద్రబాబును కలిసిన మన్నె కళావతి



**నందిగామ, మే 6, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మంగళవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని మహిళా సమస్యలపై కలిసిన ఎన్టీఆర్ జిల్లా దిశా కమిటీ సభ్యురాలు మాజీ ఎంపీపీ మన్నే కళావతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గత 30 సంవత్సరాలు గా పార్టీకి ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు అని కితాబిచ్చారు.

# కరెంటు చార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

### వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

### ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం



**జగ్గయ్యపేట మే 06 మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పుడు అడ్డగోలుగా ప్రజలమీద భారం మోపిన కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో డిపో సెంటర్లో ఉన్న ఎలక్ట్రికల్ ఎ.డి కార్యాలయంలో నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నేతలతో కలిసి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ, ఎలక్ట్రికల్ ఏడీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేయని హామీలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు మోసం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన కరెంటు చార్జీల బాదుడు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపుని రద్దు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీల పెంపును ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్సీపీ పోరాటం ఆగదని తెలిపారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు జగనన్న పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. మోసపూరిత హామీలతో అధికారాన్ని చేపట్టి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా చుక్కలు చూపుతున్నారన్నారు. జగనన్న అధికారంలో ఉన్న రోజుల్లో ఏదో రూపంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎలాంటి పథకాలు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని కరెంటు చార్జీలు వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- ఫిరోజ్ ఖాన్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి చౌడవరపు జగదీష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, కార్యదర్శులు వేముల మల్లేశ్వరరావు, మాతంగి నాగబాబు వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి స్థానిక లక్ష్మీపురం సెంటర్లో మంగళవారం శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండుతున్న వేసవి సందర్భంగా ప్రయాణికులు, పాదచారులు దాహార్తి తీర్చుటకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ విచ్చేసి మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ బంటుమిల్లి మండలంలో శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ సేవ కార్యక్రమాలు చేస్తున్నారు మండలంలో శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘానికి చాలా ప్రజాదరణ వచ్చిందని వారు తెలియజేశారు. యూనియన్ అధ్యక్షులు మాటూరి కుమార్, పొదిలి వెంకన్న మాట్లాడుతూ బంటుమిల్లి మండలంలో శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘానికి ప్రజాదారణ రావడం చాలా సంతోషంగా ఉందని మరిన్ని సేవా కార్యక్రమాలు యూనియన్ చేపడుతుందని అందుకు కమిటీ వారు అందరూ ఐక్యమత్యంగా ఉంటూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మా సంఘంతో పాటు సహాయ సహకారాలు అందించిన ముత్యాల షామియానా వారికి, చిరు వ్యాపారస్తుడు యేసుకి,,కమిటీ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపాధ్యక్షులు దేవరపల్లి శ్రీను, సెక్రటరీ మేడూరి శివ సాయిబాబు, ట్రెజరీ ముత్యాలపల్లి దుర్గారావు, జంపాల సాయి, కొమ్మలపాటి సాయి బాలాజీ, కొమ్మలపాటి రవి, నవీన్, స్వామి తదితర యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నిరసన

### కూటమి ప్రభుత్వం పై గళమెత్తిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** మంచి పరిపాలన అందిస్తామని, ప్రజలను ఉద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రజలపై విద్యుత్ ఛార్జీల పేరుతో అధిక బారాలు వేస్తుందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని హామీలు ఇచ్చి, ప్రభుత్వం వచ్చాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. చిట్టినగర్ 47వ డివిజన్, కె ఎల్ రావు నగర్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పశ్చిమ వైసిపి ఆధ్వర్యంలో పెంచిన కరెంట్ ఛార్జిలను వెంటనే తగ్గించాలని మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, పశ్చిమ వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఇది మంచి ప్రభుత్వం అంటూ ఇంటింటికి స్టిక్కర్లు వేసి సొంత డబ్బా కొట్టుకున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటే నానాయాగి చేసిన కూటమి నాయకులు, ఇప్పుడు అవే ఒప్పందాలను రేటు పెంచి అమలు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అధిక విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతున్నారు అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించేవరకు వైసీపీ నేతృత్వంలో పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం సబ్‌స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్, దుర్గ గుడి మాజి చైర్మన్ కర్నాటి రాంబాబు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ, వక్ఫ్ బోర్డు జిల్లా మాజి చైర్మన్ గౌస్ మొహిద్దీన్, ఆర్టిజన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# నగర ప్రజలకు నీటి సమస్యను రానీయం

## మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆయన నగర పరిధిలోని మాచవరం రెండవ డివిజన్లో దాదాపు రూ. 2.68 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 500 కిలో లీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయరును జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా దాదాపు ఐదు లక్షల లీటర్లను నిల్వ చేసి నగర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ రిజర్వాయరును నిర్మించడానికి 2014లో అమృత్ పథకం కింద కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి పనులు చేపట్టినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో మాచవరంతో పాటు గిలకలదిండిలోని రెండు ట్యాంకులు నిరుపయోగంగా ఉండిపోయాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన పనులను పూర్తి చేసి నగర ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 14 ప్రాంతాలలో రిజర్వాయర్లను ఏర్పాటు చేసుకున్నామని, భవిష్యత్తులో అవసరం మేరకు మరిన్ని రిజర్వాయర్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కూడా 200 ఎకరాలలో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను అప్పటి టిడిపి ప్రభుత్వ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. తర్వాత 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో తరకటూరు పైపులైన్లకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టామన్నారు. అదేవిధంగా నీటిని శుద్ధి చేయడానికి రూ16 కోట్ల వ్యయంతో నగరంలో ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్ట్యా ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకూడదనే ఉద్దేశంతో ఇటీవల దాదాపు వెయ్యి హార్స్ పవర్ సామర్థ్యం గల మోటార్లను పెట్టి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ను నింపామని, దీనివల్ల బందరు పట్టణంతో పాటు బందరు మండలం, పెడనకు రాబోయే రెండు నెలలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరిపోయినంత నీటి లభ్యత ఉందని మంత్రి తెలిపారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మంత్రి ముందుచూపుతో రాబోయే 70 రోజులకు బందరు నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపారని అన్నారు. ప్రజల అవసరాలను తీర్చడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందనడంలో ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కూటమి నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విజేతలతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమాన ప్రయాణం






**పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు విమాన ప్రయాణం ఒక కల**

**రెక్కలు తొడిగిన ఆశలు.. నింగిన తాకే కలలు..**

**ప్రతిభకు ప్రేరణ ఆశయానికి గౌరవం వెరసి నింగికెగిసిన విమాన ప్రయాణం**

**ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, మే 6, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్లో మంగళవారం నాడు ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు వెంకట నాగ శ్రీ సాయి కంచికచర్ల (587) స్పందన వెంకట నాగ శ్రీ కంచికచర్ల (584) యశస్విని ముప్పాళ్ళ (583) అనూష తోటరావులపాడు (577) గూడూరు గణేష్ రెడ్డి అల్లూరు (573) సిరి వేరు నవ్య వెల్లంకి (570) లను తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సన్మానించారు. మాట్లాడుతూ ఈ రోజు ఒక మంచి కార్యక్రమం చేస్తున్నాము చాలా సంతోషంగా ఉంది. ప్రపంచంలో అతి కొద్ది మంది చదువుకునే స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు వారి ఆధ్వర్యంలో విద్యాశాఖ ఏ విధంగా ఆధునికంగా పరుగులు పెడుతోందో మనం చూసాం. గత ఐదేళ్లు వైసిపి పాలనలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారు. ఈరోజు విద్యా వ్యవస్థను మొత్తం క్రమబద్ధీకరణ చేస్తూ విద్యార్థుల యూనిఫామ్, పుస్తకాలు, సిలబస్, సబ్జెక్టులు అన్నీ కూడా ఒక గాడిలో పెట్టుకుంటూ విద్యా వ్యవస్థను పటిష్టం రాష్ట్ర మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఒక విజనరీ లీడర్ ప్రపంచ ప్రఖ్యాత నేతలలో అగ్రగామి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇటీవలే అమరావతి పునర్నిర్మాణ పనులకు గౌరవ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం జరిగినది. ఎన్నో కంపెనీలు అమరావతిలో రాబోతున్నాయి. ఈరోజు నందిగామలో ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు చాలా సంతోషం గా ఉంది. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో నియోజకవర్గంలోని టాప్ ఫైవ్ విద్యార్థులకు బహుమతిగా ఈరోజు విమాన ప్రయాణం చేయించడం జరుగుతున్నది. కానుకలు బహుమతులు అంటే వస్తు రూపంలో కాకుండా ఒక అనుభూతిని కలిగించే విధంగా పార్టీ ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులతో గన్నవరం నుంచి హైదరాబాద్ వరకు విమానంలో నేను కూడా ప్రయాణం చేయబోతున్నాను. ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయకంగా కార్యక్రమ నిర్వహణ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారై ఉంటారు. మధ్యతరగతి కుటుంబాలకు బస్సులో, రైలులో ప్రయాణం చేస్తారు కానీ విమాన ప్రయాణం ఒక కల. నేను ఎమ్మెల్యే అవ్వకముందు ఒక సినిమా చూశాను ఆ సినిమాలో ఒక చిన్న పిల్లవాడు తన జీవితంలో ఒక్కసారైనా విమాన ప్రయాణం చేయాలని కలగంటాడు. ఆ సినిమా చూసినా అనంతరం నేను ఒక నిర్ణయం తీసుకున్నాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తప్పకుండా ఈ అనుభూతిని అందజేయాలని అనుకున్నాను. ఈరోజు దానిని ఆచరణలో పెట్టడం చాలా సంతోషంగా ఉంది. పిల్లలకు ఈ అనుభూతి వారి కలలను సహకారం చేసుకోవడానికి మా ఈ ప్రోత్సాహం. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు దేశ, విదేశాలలో విమానాలలో ప్రయాణం చేయాలని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆశిస్తూ వారికి నా శుభాకాంక్షలు. ఉన్నతమైన మార్కులను సాధించిన పిల్లలకు నా ఆశీస్సులు సౌమ్య తెలిపారు.






## సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్

### 9సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కాటింగ్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదవాడికి మేలు చేయాలి నిరాశ్రయులకు, నిస్సహాయకులు అండగా నిలబడాలి వారి కష్టాల్లో మన వంతు సహాయంగా నిలవాలి అని ఆలోచన వచ్చి నేటికి 9 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇన్నాళ్ళు మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రేమపూర్వక దన్యవాదాలతో సోమవారం సహాయ ఫౌండేషన్ కార్యాలయంలో సహాయ ఫౌండేషన్ అవిర్భావ దినోస్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సహాయ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థుల మద్యన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్ ఉస్మాన్ బాషా, ఉపాద్యక్ష్యులు మామిడి ప్రసాద్, విద్య విభాగం చైర్మన్ మట్టా రాధాకృష్ణ మూర్తి, రౌతుల ప్రసాద్, బడుగు ఉమాదేవి కుర్షిద్ బేగం, బట్ట దుర్గ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### కోడూరు ఎస్సై కె.చాణుక్య



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు ప్రధాన సెంటర్లో మంగళవారం వాహనాలను తనిఖీ చేస్తున్నకోడూరు ఎస్సై చాణిక్య ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులను ద్విచక్ర వాహనదారులను ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డాక్యుమెంట్స్ తప్పనిసరిగా ఉండాలనిఅలా నిబంధనలను పాటించని వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని హెల్మెట్ వాడక పోవడం వలనే అనేకమంది ప్రమాదాలలో మృత్యువాత పడుతున్నారని తెలిపారు అతివేగం ప్రమాదకరమని అతివేగంగా ప్రయాణించటం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు ద్విచక్ర వాహనదారులు అతివేగంగా ప్రయాణించకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్సై చాణిక్య తెలియజేశారు.

## బండి రామకృష్ణ సన్మానించిన కోడూరు మండల జనసేన పార్టీ నేతలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా సహకార మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ను కోడూరు మండల జనసేన పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు. మచిలీపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గానియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. బండి రామకృష్ణ కోడూరు మండల జనసేన పార్టీ నాయకులను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, సిద్దినేని అశోక్ నాయుడు పూత బోయన కరుణ్ కుమార్, పూత బోయన సీతారత్న సాయిబాబు, బచ్చు వెంకటేష్, ముద్దినేని చంద్రరావు, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్, కమతం నరేష్, సత్యనారాయణ, మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డం రాజు, డివిజన్ ఇంచార్జ్ కర్రి మహేష్, కోలేపల్లిగణేశ్, కొక్కులక్ష్మణ, జొన్నలసూర్యతో పాటు పలువురు జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** శాస్త్రీయ పరిశోధన దిశగా నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమం గ్రామ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నిర్వహించిన కార్యక్రమాన్ని కేవీకే శాస్త్రవేత్తలు ఆన్లైన్ మాధ్యమం ద్వారా వీక్షించినట్లు కే వీ కే సమన్వయకర్త డా. డి. సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే మొట్ట మొదటి రెండు జన్యు సవరించిన వరి రకాలను విడుదల చేశారన్నారు. చౌహాన్ మాట్లాడుతూ,ఐ సి ఏ ఆర్ భారతదేశపు మొట్టమొదటి జన్యు సవరించిన వరి రకాలను అభివృద్ధి చేసింది. డీ ఆర్ ఆర్ ధాన్ 100 (కమల) పూసా డీ ఎస్ టి రైస్ 1. ఈ రకాలు అధిక దిగుబడి, వాతావరణ అనుకూలత నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. దిగుబడిలో 19 శాతం వరకు పెరుగుదల గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలలో 20 శాతం వరకు తగ్గింపు,7,500 మిలియన్ క్యూబిక్ మీటర్ల రెండవ రకం, పూసా డీ ఎస్టీ రైస్ 1ను, ఐ సి ఏ ఆర్, ఐ ఏ ఆర్ ఐ న్యూఢిల్లీ అభివృద్ధి చేసిందని చెప్పినట్లు పేర్కొన్నారు. ఉప్పు క్షార నేలల్లో 9.66% నుండి 30.4 శాతం వరకు దిగుబడిని పెంచగలదని, ఇది 20శాతం వరకు ఉత్పత్తిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల కోసం అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ రకాల అభివృద్ధి అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యం స్థిరమైన వ్యవసాయం దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన తెలిపారు.



### గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కిషోర్ వికాసం ప్రోగ్రాం

**పెనుగంచిప్రోలు,మే 6,మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిల్లకల్లు సిడిపివో లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో మంగళవారం పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీలో కిశోర్ వికాసం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 సం.ల నుండి 18 సం.ల పిల్లలకు వ్యక్తిగత శుభ్రత గురించి, వాళ్ళకి ఆటలు, పాటలు,కోలాటాలు నేర్పించారు. ఇందులో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ఈవో శ్యామ్, ఏఎన్ఎం కృష్ణవేణి,ఎమ్మెస్ కే సరిత మాట్లా డుతూ పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు తల్లులు మొదలైన వారు పాల్గొన్నారు.

### సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పాశుపాత రుద్రాభిషేకం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం వైశాఖమాసంలో నవమితిది మఖా నక్షత్రం విశేష పర్వదినన,శ్రీ దొంతులమ్మ తల్లి దేవాలయంలో కొలువైయున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాశుపాత రుద్రాభిషేకము సుబ్రహ్మణ్యేశ్వర హోమం రాహు కేతు కుజ గ్రహలకి క్షీరాభిషేకము భక్తులతో వారి స్వహస్తాలతో నిర్వహించడం జరిగింది బ్రహ్మశ్రీ లొల్లా కుటుంబ శాస్త్రి వారి శిష్య బృందం చేత అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ అతి తొందరలో నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగబోతోంది.భక్తులందరూ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుతున్నారు ప్రతి మంగళ వారం రాహు కేతు పూజా కార్యక్రమంలో ఆలయంలో నిర్వహిస్తామని భక్తులందరూ కూడా పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

### పలు గ్రామాల్లో పర్యటించిన జనసేన సమన్వయకర్త రమాదేవి



**నందిగామ, మే 6, మేజర్ న్యూస్:** నియోజకవర్గం అడవిరావులపాడు, లింగాలపాడు గ్రామాల్లో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో ఉపాధి హామీ కార్మికులను కలిసి ఉపాధి హామీ పనుల గురించి కార్మికుల కష్టసుఖాల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి శ్రామికుల కోసం రెండు లక్షల ప్రమాదభీమ కలిపించారని, పవన్ కళ్యాణ్ ఉపాధి శ్రామికులకు కోసం రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న కృషి గురించి వారికి తెలియచేసారు. వేసవి కాలం కావడం తో జాగ్రత్తలు తీసుకోమని తెలుపుతూ 300మంది ఉపాధి హామీ శ్రామికులందరికి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం అడవిరావులపాడు గ్రామంలోనిలో భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ఆతరువాత లింగాలపాడు గ్రామంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ సందర్శించి హాస్పిటల్ సిబ్బందితో బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురా సత్యనారాయణ, నందిగామ మండల అధ్యక్షులు కుడుపుగంటి రాము,ఎర్రబడి సురేష్,కొట్టె బద్రి,కొమ్మవరపు స్వామి,గ్రామ జనసేన పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు,వీర మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కిషోర్ వికాసంపై అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కిషోర్ వికాసం పై మే 2 నుంచి 10 వరకు కిషోర్ వికాసం చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఘంటసాల పాలెం సచివాలయ పరిధిలో అంగనవాడి కేంద్రంలో కిషోర్ బాలికలకు బాల్యవివాహాలు, రక్త హీనత పర్సనల్ వాజీన గుడ్ ట చ్ బాడీ డౌచ్, బాల్యవివాహాలు అరి అరికట్టి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులు బాలింతలకు అవగాహన కల్పించడం జరిగినది. బాలికలకు 18 సంఎలు నిండిన తరువాత మాత్రమే వివాహం చేయాలని తెలిపారు. ఏఎన్ఎం సునీత ఆషా కార్యకర్త జి. కమల కుమారి, అంగనవాడి కార్యకర్తలు కె. కనక దుర్గ ఎన్. మానస, ఎం ఉమాదేవి కిషోర్ బాలికల, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

### వాసవి మాత జన్మదిన వేడుకలకు ముస్తాబైన మందిరం



**నందిగామ, మే 6, మేజర్ న్యూస్:** పట్టణం లోని శ్రీపురంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. బుధవారం వాసవి మాత జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, గణపతి పూజ108 కలశ స్థాపన, అష్టోత్తర కలశాలతో వాసవి మాతకు తిరువంజనం, లక్ష మల్లెలార్చన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

### దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండండి



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** వేసవికాలం దృష్ట్యా బంటుమిల్లి అన్ని గ్రామాల్లోని ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గణేష్ కుమార్ సూచించారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని గ్రామాల్లోని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మంగళవారం గ్రామాల్లో మైక్ ప్రచారం నిర్వహించారు. విహార యాత్రలకు పుణ్యక్షేత్రాలకు, ఇతర కారణాలవల్ల ఎవరైనా ఇల్లు వదిలి వెళ్ళే ముందు ఆ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు. అపరిచిత వ్యక్తులపై నిఘా ఉంచాలని దొంగతనాల నివారణకు సహకరించాలని అన్నారు.



### మత్స్య భవనంకు మరమ్మత్తులు చేయించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 2024 నవంబర్లో కృష్ణానదికి వచ్చిన ఉధృతమైన వరదల కారణంగా ధ్వంసమైన నాగాయలంక మత్స్య భవనం, ఫ్లాట్ ఫారం మరమత్తులను తక్షణం చేయించాలని కోరుతూ మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు లకనం నాగాంజనేయులు, క్రి కృష్ణమూర్తి లు మంగళవారం అవనిగడ్డ మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఆర్ ప్రతిభను! కూడావిజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆమెతో మాట్లాడుతూ సముద్రములో చేపల వేట నిషేధం ముగిసే లోపు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద వివిధ స్కీమ్స్ కు ఎంపికైన లబ్ధిదారులకు ఆయా యూనిట్లను అందిస్తే మత్స్యకారులకు ఉపయోగ పడతాయిఅన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు నాగిడి తాతారావు, లంకే శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ అకౌంటెంట్ పోస్టు నియామకానికి దరఖాస్తులు చేసుకోండి

**విజయవాడ, మేజర్ న్యూస్:** గుంటూరు లో గల ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఒక సీనియర్ అకౌంటెంట్ పోస్టు నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామని మేనేజింగ్ డైరెక్టర్ డా.పి. సత్య కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో సీనియర్ అకౌంటెంట్ పోస్టుకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 03-05-2025 నుండి ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవడానికి అనుమతించడమైనదన్నారు. ఈ నెల 13 వ తేదీ లోగా అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని లేదా స్వయంగా ధరఖాస్తులను అందించే అభ్యర్థులు మే 13 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా తమ ధరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, వెటరనరీ క్లినిక్ క్యాంపస్, కొత్త పేట, గుంటూరుకు అందజేయవచ్చునన్నారు. ఈ పోస్టుకు బీ కామ్ డిగ్రీ లేదా ఎం కామ్ పీజీ విద్యార్హత కలిగి ఉండాలని, వయస్సు 25 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, వయోపరిమితిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, బీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు సడలింపు కలదన్నారు. ఈ పోస్టుకు రూ. 21,000 గా నెలకు జీతంగా అందించనున్నా రన్నారు. ఏదైనా సంస్థలో 2 లేదా 3 సంవత్సరాల పాటు పనిచేసిన అనుభవం ఉండాలని, ధరఖాస్తు రుసుం గా రూ. 50 చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు https://www.apsheepfed.com ఈ వెబ్ సైట్ ద్వారా గాని, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, వెటరనరీ క్లినిక్ క్యాంపస్, కొత్త పేట, గుంటూరుకు- 522001, గాని వారి కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునన్నారు. ఈ ఫోన్ నెంబర్లకు 0863- 2223356, 7288828773 కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. సత్య కుమారి ఆ ప్రకటనలో తెలిపారు.

# కొత్తపేట ప్రధాన రహదారికి మోక్షం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామకోటిపురం కొత్తపేట ప్రధాన రహదారికి నిధులు మంజూరు చేయడంతో మోక్షం కలిగింది. ఈ రహదారి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన గ్రామస్తులు

మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మండలిని మర్యాద పూర్వకంగా కలిసిన గ్రామస్తులు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బొప్పన భాను మాట్లాడుతూ గత కొన్నేళ్ళ నుంచి అస్తవ్యస్థ ప్రధాన రహదారి సమస్యతో ఇబ్బంది పడుతున్న తమ గ్రామానికి కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ - ఆర్ఐడీఎఫ్ నిధుల నుంచి రూ.55 లక్షలు మంజూరు చేయించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యలవర్తి రాజేష్, గరికపాటి శ్రీను, దివి శ్రీను, భూపతి శ్రీను, యలవర్తి చిన్నా, యలవర్తి ఆంజనేయులు, కూనపరెడ్డి చంద్రశేఖర్, పులిగడ్డ పసి, రేపల్లె అంకినీడు, యలవర్తి వాసు, అన్నపరెడ్డి గాంధీ, వార్డ్ మెంబర్ మత్తి శివపార్వతి, వార్డ్ మెంబర్ చందన శ్రీను, వార్డ్ మెంబర్ కమ్మిలి సాయిభార్గవతో పాటు నాగస్వాములు, భూపతి రామ్, లక్ష్మణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 10 తీవ్రమైన కేసుల్లో 7 కేసుల్లో ఉబ్బసం తక్కువగా నిర్ధారణ అయింది

విజయవాడ మేజర్ న్యూస్ : "అందరికీ పీల్చే చికిత్సను అందుబాటులోకి తీసుకురావడం" అనే (గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ ఆస్తమా) థీమ్‌తో గుర్తించబడిన ఈ సంవత్సరం ప్రపంచ ఆస్తమా దినోత్సవం భారతదేశ ప్రజారోగ్య ప్రయాణంలో కీలకమైన సమయంలో వస్తుంది. దేశవ్యాప్తంగా జరిగే మరణాలలో సగానికి పైగా సంభవించే నాన్-కమ్యూనికేటెడ్ డిసీజ్ సంబంధిత మరణాలకు ఆస్తమా ఇతర దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు దోహదపడే మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇందులో విద్య, స్క్రీనింగ్ ఇన్హేలేషన్ టెక్నిక్ శిక్షణ ఉన్నాయి. ఇన్హలేషన్ థెరపీ ప్రాముఖ్యతను అందుబాటులో ఉన్న చికిత్స అవసరాన్ని నొక్కి చెబుతూ, డాక్టర్ గుత్తా లోకేష్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, విజయవాడ, ఇలా అన్నారు: "ఆస్తమా నిర్వహణ యొక్క ప్రాథమిక లక్ష్యాలు లక్షణాలను నియంత్రించడం, రెస్క్యూ మందులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఆసుపత్రిలో చేరకుండా నిరోధించడం ఊపిరితిత్తుల పనితీరును కాపాడటం - చివరికి జీవన నాణ్యతను మెరుగుపరచడం. ఈ ఫలితాలను సాధించడానికి సకాలంలో రోగ నిర్ధారణ, సరైన ఇన్హేలర్ వాడకం, స్థిరమైన కట్టుబడి ఉండటం అవసరం. దురదృష్టవశాత్తు, ఈ ప్రాంతాలు తరచుగా పేలవమైన పరికర సాంకేతికత, సంరక్షణకు పరిమిత ప్రాప్యత, దీర్ఘకాలిక మద్దతు లేకపోవడం వల్ల ఆటంకం కలిగిస్తాయి. బ్రీత్‌ఫ్రీ వంటి కార్యక్రమాలు ఆన్-గ్రౌండ్ స్క్రీనింగ్ క్యాంపులు, డిజిటల్ ఎడ్యుకేటర్ ప్లాట్‌ఫామ్ వంటి ఆన్‌లైన్ సాధనాలు, సరళమైన 'హౌ-టు' పరికర శిక్షణ వీడియోల ద్వారా ఈ అంతరాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ వనరులు రోగులు సంరక్షకులను మెరుగైన ఆస్తమా నియంత్రణ వైపు నడిపించడంలో నిజమైన తేడాను కలిగిస్తాయి." సంరక్షణ అంతరాలను తగ్గించడంలో అవగాహన పాత్రను హైలైట్ చేస్తూ, అతను చెప్పాడు: "భారతదేశంలో ఉబ్బసం విస్తృతంగా తప్పుగా అర్థం చేసుకోబడింది. ఇన్హేలర్ వాడకం గురించిన అపోహలు, ఈ పరిస్థితికి పేరు పెట్టడానికి కూడా ఇష్టపడకపోవడం తరచుగా ఆలస్యంగా రోగ నిర్ధారణ, చికిత్సకు దారితీస్తుంది. ఈ సవాళ్లను పరిష్కరించడం కేవలం వైద్య జోక్యానికి మించి ఉంటుంది - దీనికి నిరంతర అవగాహన, ప్రారంభ విద్య ఉబ్బసం గుర్తించబడే, అంగీకరించబడే సమర్థవంతంగా చికిత్స చేయబడే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల నుండి సమిష్టి కృషి అవసరం.

# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి

## ఎంఈఓ పద్మవాణి

పామర్రు మే 6 మేజర్ న్యూస్ : విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 2025-26 సంవత్సరానికి గాను 12(1)సి క్రింద నిరుపేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలలో 25శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని పామర్రు మండల విద్యాశాఖ అధికారిణి గుమ్మడి పద్మవాణి తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల 2వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందన్నారు. ఈ చట్టం ప్రకారం 1వ తరగతిలో పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నారని, అక్కడ నుండి 8వ తరగతి వరకు ఉచితంగా బోధన చేపట్టనున్నట్లు తెలిపారు. విద్య హక్కు చట్టం కింద ప్రవేశాలు పొందిన పిల్లలకు ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందన్నారు. మే 20వ తేది నుండి 24వ తేదీ వరకు విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించి మే 29వ తేదీన లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారని, జూన్ 8వ తేదీ లోపు విద్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాలల వారీగా అడ్మిషన్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటికే విద్యాశాఖ వెబ్ సైట్ లో నమోదు చేసుకున్నాయని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు నివాస ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులు అయితే వైకల్య ధ్రువీకరణ పత్రం, ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు అవసరమని, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దివ్యాంగులు, అనాధలు, హెచ్ఐవి బాధిత పిల్లలకు 5శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 4శాతం, మిగిలిన 6శాతం సీట్లను బలహీనవర్గాలకు చెందిన బీసీ, మైనారిటీ, ఓసీలకు ఆదాయం ఆధారంగా సీట్లను కేటాయించారని తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంఈఓ పద్మవాణి విజ్ఞప్తి చేశారు.

# సభ్యత్వాలే కాదుకిట్ల పంపిణీలోనూ ముందంజలో బచ్చు కృష్ణకుమారి

## ఎమ్మెల్యేకి తొలి కిట్ అందచేత





అవనిగడ్డ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ సభ్యత్వాలు చేయడంలోనే కాదు, సభ్యత్వాలు కట్టిన జనసైనికులకు కిట్లను పంపిణీ చేయడంలో జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ వీర మహిళా, ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి ముందంజలో నిలిచారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జనసేన పార్టీ నిర్వహించిన సభ్యత్వాల కార్యక్రమంలో నియోజకవర్గంలో కృష్ణకుమారి అత్యధికంగా 855 సభ్యత్వాలు చేసి, ముందంజలో నిలిచారు. సభ్యత్వాలు చేసిన వారికి కిట్లను ఆదివారం సాయంత్రం యువనేత మండలి వెంకట్రామ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. సోమవారం తెల్లవారుజాము నుంచి కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని కృష్ణకుమారి చేపట్టారు. వేసవిలో ఎండను సైతం లెక్కచేయకుండా మంగళవారం మధ్యాహ్నం కూడా కొత్తపేట గ్రామంలో కిట్లను సభ్యత్వ దారులకు పంపిణీ చేశారు.తన వద్ద తొలుత జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, విజయలక్ష్మి దంపతులకు కృష్ణకుమారి ఉదయం గుర్తింపు కార్డుల కిట్టును అందించారు.సభ్యత్వాల విషయంలో అవనిగడ్డ నియోజకవర్గంలో ముందంజలో నిలిచి, సభ్యత్వాల కిట్ల పంపిణీని సమర్థవంతంగా నిర్వహిస్తున్న బచ్చు కృష్ణకుమారిని పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందిస్తున్నారు. సభ్యత్వాల విషయంలోనే కాకుండా పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, సోషల్ మీడియాలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు చేరవేస్తున్న బచ్చు కృష్ణకుమారి అభినందనీయులని జన సైనికులు పేర్కొంటున్నారు.

# తోట్లవల్లూరులో వ్యక్తి ఆత్మహత్య



తోట్లవల్లూరు మే 6 మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో ఒక వ్యక్తి ఆత్మహత్యకు చేసుకున్నట్లు ఎస్సై సిహెచ్. అవినాష్ తెలిపారు. ఆయన అందించిన ప్రకారం గ్రామానికి చెందిన పేర్ల సుధాకర్ రెడ్డి (33) ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అతని తల్లి రమాదేవి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుధాకర్ రెడ్డి స్వస్థలం కడప జిల్లా ప్రొద్దుటూరు కాగా గత మూడు సంవత్సరాల నుండి తోట్లవల్లూరు కనకదుర్గ కాలనీలో నివాసం ఉంటున్నాడు. విజయవాడ, పెనమలూరులో పిఎస్ ఆర్ ట్రావెల్స్ పేరుతో కృష్ణారెడ్డి అనే వ్యక్తితో కలిసి ట్రావెల్స్ నడుపుతున్నట్లు తెలిపారు. కాగా వ్యాపారం నిమిత్తం వారం రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఈనెల 5వ తేదీ సోమవారం అర్ధరాత్రి ఇంటికి వచ్చాడని మంగళవారం ఉదయం ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉండగా గమనించి కుటుంబ సభ్యులు కిందకు దింపినట్లు తెలిపారు. వైద్యుని సంప్రదించగా అప్పటికే మృతి చెందినట్లు తెలపడంతో పోలీసులకు తల్లి రమాదేవి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై ఎస్సై అవినాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

# ప్రమాదకరంగా ఉండే వైర్లు వెంటనే తొలగించండి

## అవసరంలేని, వాడని వైర్లను క్రమబద్ధీకరించి, ఒక వారం రోజుల్లోగా తొలగించాలని ఆదేశాలు



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్న కుమార్, పౌరుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుంటూ, నగర సుందరీకరణలో భాగంగా కేబుల్ ఆపరేటర్లతో మంగళవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. నగర పరిధిలో ఎక్కడైనా వేలాడుతూ ఉన్న కేబుల్, ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు, ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే, వాటిని వెంటనే తొలగించి, అందంగా ఉండేలా పునర్నిర్మించుకోవాలని ఆదేశించారు. అవసరంలేని, వాడని వైర్లను క్రమబద్ధీకరించి, ఒక వారం రోజుల్లోగా తొలగించాలని, ఈ నిబంధనకు అమలు చేయకపోతే, వారం తర్వాత నగరపాలక సంస్థ అధికారులు స్వయంగా రంగంలోకి దిగి, తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. పౌరులు, కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, సమర్థవంతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగర సుందరీకరణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, కేబుల్ ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

# 20న, దేశ వ్యాప్త సమ్మె-పోస్టర్ విడుదల



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద మే 20న జరగనున్న ఒక రోజు దేశావ్యాప్త సమ్మె పోస్టర్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.కిశోర్ కుమార్ మాట్లాడుతూ, మే 20న 10కేంద్ర కార్మిక సంఘాలుతో పాటుగా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ కోల్, మైన్స్ వంటి అనేక కీలక రంగాలకు సంబంధించిన కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొంటారు అని పేర్కొన్నారు.దేశం వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మికులు,వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు సుమారు 20 కోట్ల మంది సమ్మెలో పాల్గొనున్నారు అని వివరించారు.17 డిమాండ్లతో జరుగుతున్న ఈ సమ్మె దేశ కార్మికోద్యమంలో నూతన అధ్యాయాన్ని లికించబోతోంది అని పేర్కొన్నారు.దేశం లో ఆర్థిక అసమానతలు పెరగిపోయాయి అని 5 శాతం జనాభ వద్ద మొత్తం సంపదలో 70శాతం కేంద్రీకృతం అయింది. అని విమర్శ చేసారు.పోరాడి సాధించుకున్న 44 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా అమల్లోకి తీసుకు రావడాన్ని యావత్ కార్మిక వర్గం వ్యతిరేకిస్తోందన్నారు. బీమా రంగంలో 100% విదేశీ ప్రతక్ష పెట్టుబడులును నిలువరించాలని, నూతన పెన్షన్ స్కీం ను రద్దు చేసి ఉద్యోగులు అందరికి పాత పెన్షన్ స్కీం అమలు చేయాలి అని, కాళీగా వున్న అన్ని వేకెన్సీ లను వెంటనే భర్తీ చేయాలనీ,అధిక ధరలను నియంత్రిచాలనిడిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. సుధాకర్, కిశోర్ కుమార్, వాసు, ఎల్ రాజశేఖర్, వై. స్వామినాథ్, మాధుర్,బండి శ్రీనివాస్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ క్రీడా పాలసీని రూపొందించనున్న కూటమి ప్రభుత్వం



**యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్రానికి పతకాలు తీసుకురావాలి**

**రూ.16 వేలు విలువ చేసే క్రికెట్ బ్యాట్ అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** యువతకు విద్యాసౌకర్యాలతో పాటుగా క్రీడా సౌకర్యాల కల్పనకు కూడా తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పటమట అశోక్ నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో మంగళ వారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్ కృష్ణలంక ప్రాంతానికి చెదిన తుమ్మలపల్లి సౌమ్యకు రూ.16 వేలు విలువ చేసే క్రికెట్ బ్యాట్ ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఆమెకు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మాట్లాడుతూ తుమ్మలపల్లి సౌమ్య అండర్-15 లో డిస్ట్రిక్ట్ క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా జట్టుకు ఎం పికైన సౌమ్య భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని చెప్పా రు. క్రీడలను అభివృద్ధి చేయడానికి దేశంలోనే అత్యుత్తమమైన క్రీడా పాలసీనీ రూపొందించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అమరావతి పరిధిలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ సీటీ నిర్మాణానికి స్థలాన్ని కూడా కేటాయించారన్నారు. అమరావతి పరిధిలో అంత ర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియంను కూడా నిర్మించనున్నా రని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్‌గా మారుస్తామన్నారు. పాఠశాల స్థాయి నుం చే క్రీడలను ప్రోత్సహించేందుకు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సన్నాహాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని విద్యార్థులు ఈ సౌకర్యాలను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి మరిన్ని పతకాలు తీసుకురావాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. సౌమ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జాతీయ స్థాయి ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్‌షిప్ పోటీలో..**

# ఎన్‌టీఆర్ జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయి విజేతలగా విజయం





**విజయవాడ, మే 6, మేజర్ న్యూస్ :** ముంబయిలో ఏప్రిల్ 23 న దేశవ్యా ప్తంగా 11 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్న జాతీయ స్థాయి ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం కన్నిమెర్ల ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి విజయం సాధించి రాష్ట్రానికి పేరు తెచ్చారు. ఈ పోటీలో మొత్తం 2నుండి 5 వ తరగతి వరకు 4 విభాగాలలో పోటీలు నిర్వ హించబడ్డాయి. వీటిలో 4వ తరగతి విభాగం లో 4వ తరగతి విద్యార్థి రేవంత్ ప్రథమ స్థానం, 2 వ తరగతి విభాగం లో 2వ తరగతి విద్యార్థిని సింధు ప్రియా ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ మొత్తం మీద ఓవరాల్ ఛాంపియన్ షిప్ పొందడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజేతలైన విద్యార్థులను అభినందించి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి (డీఈఓ) యు.వి.సుబ్బా రావు, ఏపీసీ జి.మహేశ్వర రావు, విభా ఫౌండేషన్ నుండి వీరనారాయణ, లీప్ ఫర్ వర్డ్ సంస్థ నుండి విజయ్ కుమార్, సమగ్ర శిక్ష ఏయంఓ అశోక్ బాబు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని విజయ లక్ష్మిని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అభినందించి సన్మానించారు. తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయిని జాతీయ ఉత్తమ ప్రదర్శనకు గాను విద్యార్థులకు ప్రశంసలు వెల్లువెత్తాయి, తల్లి తండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయా నికి పునాది వేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ విద్యా సంస్థల కృషి అభినందనీయమని ఏపీసీ జి. మహేశ్వర రావు తెలియచేశారు. మైల వరం మండలం నుండి విద్యార్థులు దేశ స్థాయిలో వెలుగొందడం స్థానికంగా గర్వకారణంగా మారింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది నలబ్యాడ్జీలతో నిరసన



**పమిడిముక్కల మే 6 మేజర్ న్యూస్ :** ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఒక విభాగం ఉద్యోగులు మిగిలిన వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. పమిడిముక్కల మండలం వీరంకలా కులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజర య్యారు. అంతేకాక మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ నిరసన వ్యక్తం చేస్తూ ప్రదర్శన చేశారు. గ్రామాలలో మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్ హెచ్ పి)లుగా పనిచేస్తున్న వారు సూపర్వైజర్లు, ఏఎన్‌ఎమ్ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని విషయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వెంటనే బేషరతుగా తమకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నామని, తమకు చదువు సంధ్యలు లేవని వారు వ్యాఖ్యానించడం క్షమించరాని విషయమని పేర్కొన్నారు. గత వారం పది రోజులుగా వారు ప్రభుత్వానికి తమ నిరసన తెలియపరుస్తున్నారని, వారి హక్కుల కోసం పోరాటంలో తప్పులేదు కానీ తోటి ఉద్యోగులుగా ఉన్న తమను కించపరచడం మంచి విధానం కాదని వారు పేర్కొన్నారు. ఎం ఎల్ హెచ్ పి లు తమ స్థాయి తెలుసుకుని హుందాగా ప్రవర్తిం చాలని, వెంటనే ఏఎన్‌ఎంలు, సూపర్వైజర్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ డి.ఝాన్సీ రాణి, హెచ్ వి దేవకమలం, ఎం పి హెచ్ ఎస్ కృష్ణమోహన్, ఏఎన్ఎంలు నాంచారమ్మ, కృప, ధరణి, వసంతకుమారి, శివకుమారి, కృష్ణవేణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.



**మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

## తీర గ్రామాలకు ఉచిత తాగునీరు సరఫరా

**నాగాయలంక మేజర్ న్యూస్ :** వేసవి నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉచిత తాగునీరు సరఫరా చేశారు. మంగళవారం ఉదయం నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. సాయంత్రం కోడూరు మండలం చింత కోళ్ల గ్రామాలకు 20వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకర్ ద్వారా తాగు నీరు సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తమ తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావుగారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మండలి ఫౌండే షన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయ కులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

## చిన్నారి నెహ్వాన్ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే



**పెదపారుపూడి మే 6 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దూళ్ళవానిగూ డెంలో జరిగిన దగాని లెనిన్ కుమారుడు నెహ్వాన్ జన్మదిన వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిరంజీవి నెహ్వాన్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిరంజీవి నెహ్వాన్‌ను ఆశీర్వదించి లెనిన్ కుటుంబసభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మే 6 మేజర్ న్యూస్ :** పామర్రు మండలంలోని ఐనం పూడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎంఎస్ ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) ఇండస్ట్రి యల్ పార్క్ ఏర్పాటు చేయను న్న స్థలాన్ని మంగళవారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిశీలించారు. ఈ నెల 7వ తేదీన ఈ పార్కు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టునుండగా ముందుగా ఆయన స్థలాన్ని పరిశీలిం చారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీలతో కలసి ఎమ్మెల్యే కుమార్ రాజా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయమన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం 10.50 ఎకరాలు భూమి కేటాయించడంతో పాటు అభివృద్ధి పనులకు కూడా 11.30 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999